సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం । 27 । అక్టోబర్ । 2026



సోమశిలకు 753 క్యూసెక్కుల వరద

సోమశిల: జలాశయంలో సోమవారానికి 19.835 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయి. జలాశయానికి ఎగువ నుంచి 753 క్యూసెక్కుల వంతున వరద వచ్చి చేరుతోంది.

బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రా)	రూ.1,46,100
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.13,136
3శాతం జీఎస్టీతో	రూ.13,530
నవర (8గ్రా)	రూ.1,08,240

గరిష్టం/కనిష్టం
33.5 /26.0

వాతావరణం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. రాత్రికి చిరు జల్లులు పడే అవకాశం ఉంది. గాలిలో తేమ 64శాతంగా సోమవారం నమోదైంది.

న్యూస్‌రీల్

నామినేషన్ తిరస్కరణతో మనస్థాపం

- అస్వస్థతకు గురైన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పూనూరు

చేజర్ల: స్థానిక సంస్థ ఎన్నికల నామినేషన్ ఆర్వో ఏకపక్షంగా తిరస్కరించడంతో మనస్తాపం చెంది ఎంపీటీసీ పల్లి ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన పూనూరు బాలగంగాధర్‌రెడ్డి తీవ్ర మనస్తాపం చెంది అస్వస్థతకు గురయ్యారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో గంగాధర్‌రెడ్డి సతీమణి పూనూరు భారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అనిరుద్ధ్ జనరల్‌కు రావడంతో వైఎస్సార్‌సీపీ తరఫున గంగాధర్‌రెడ్డి నామినేషన్ వేశారు. మంత్రి ఆనం ఆదేశాలతో అధికారులు ఏకపక్షంగా నామినేషన్లను తిరస్కరించారు. ఆదివారం ఆర్డీఓకు అప్పీలు చేసినా తిరస్కరించడంతో గంగాధర్‌రెడ్డి జీర్ణించుకోలేక మనస్థాపానికి గురయ్యారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురవగా కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

7.7 కేజీల గంజాయి స్వాధీనం

కావలి: కావలి రైల్వే స్టేషన్‌లో సోమవారం ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ నుంచి గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో రెండు బ్యాగుల్లో 15 ప్యాకెట్ల(7.7 కేజీల) గంజాయిని గుర్తించినట్లు చెప్పారు. వాటి విలువ సుమారు 3.5 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో నెల్లూరు రైల్వే సీఐ ఏ సుధాకర్, కావలి, చీరాల ఎస్సైలు కొండయ్య, కే వెంకట్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి వెన్నుపోటు చేవ్రాలు

నెల్లూరు ఆర్డీఓ ఏకపక్ష నిర్ణయం

- నామినేషన్ల తిరస్కరణపై అప్పీల్ చేసుకున్న అభ్యర్థులు
- ఆమె ఆఫీసుకు రాకుండానే పోలీసుల ద్వారా హియరింగ్ వినకుండానే ఆర్డర్
- ఆర్డీఓ ఏకపక్ష నిర్ణయంపై హైకోర్టుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అధికార పార్టీ అనుకూలం చేసేందుకు అన్ని వ్యవస్థలు దిగజారిపోయి ఊడిగం చేస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయడమనేది రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికార యంత్రాంగం కాలరాస్తూ.. ఆ రాజ్యాంగాన్ని తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ ఆదేశాలే శాసనాల్లా.. ప్రజాస్వామ్యం పునాదులను పెకలిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బరిలోకి దిగనీయకుండా సామదానభేద దండోపాయాలను అనుసరిస్తున్నారు. అధికార పార్టీ నేతల దాడులను, పోలీసుల బెదిరింపులను, దాష్టీకాలను దాటుకుని నామినేషన్లు వేస్తే.. ఆ నామినేషన్లను రాజ్యాంగ స్ఫూర్తికి, న్యాయవ్యవస్థల ఆదేశాలకు విరుద్ధంగా తిరస్కరిస్తున్నారు. ఎన్నికల బరిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను తమ ఏకపక్ష నిర్ణయాలతో పోటీ నుంచి తప్పిస్తున్నారు. జిల్లాలో శనివారం జరిగిన నామినేషన్ల పరిశీలనలో కొందరు రిటర్నింగ్ అధికారులు అధికార పార్టీ కనుసన్నల్లో పని చేస్తూ సిల్లీ రీజన్స్‌తో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరణ చేయడంతో స్థానిక ఆర్డీఓకు అప్పీల్ చేసుకున్నా అక్కడ కూడా రాజకీయ ఒత్తిళ్లతో న్యాయం జరగలేదు.

హియరింగ్ వినకుండానే రిజెక్ట్

నెల్లూరు రూరల్ మండలం పెనుబర్తిలో ఎంపీటీసీగా పోటీ చేసిన వాల్మీకి శ్యామల నామినేషన్లలో ఎన్నికల వ్యయ ఖర్చుల డిక్లరేషన్‌పై సంతకం లేదని స్క్రూటినీలో రిజెక్ట్ చేశారు. వాస్తవంగా ఆ సంతకం రిటర్నింగ్ అధికారి సమక్షంలోనే తీసుకోవాలి. కానీ రిటర్నింగ్ అధికారి ఉద్దేశ పూర్వకంగా అభ్యర్థి వద్ద సంతకం తీసుకోకుండానే నామినేషన్ తీసుకొని స్క్రూటినీలో రిజెక్ట్ చేశారు. ఆపై ఆమె నెల్లూరు ఆర్డీఓ అనూష వద్దకు అప్పీల్ చేసుకుంది. సోమ వారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హియరింగ్‌కు హాజరు కావాలని ఆర్డీఓ అభ్యర్థికి నోటీసిచ్చారు. దీంతో శ్యామల సోమవారం నెల్లూరు ఆర్డీఓ కార్యాలయానికి న్యాయవాది ఉమామహేశ్వరరెడ్డితో కలిసి మధ్యాహ్నం 12.30 గంటలకు వెళ్లింది. అర్ధగంట పాటు వేచి ఉన్నా.. ఆర్డీఓ తన కార్యాలయానికి రాకుండానే అప్పీల్‌పై హియరింగ్ వినకుండానే స్థానిక పోలీసుల ద్వారా అప్పీల్‌ను రిజెక్ట్ చేసినట్లుగా ఆర్డర్ కాపీ పంపించే చేయడంపై అభ్యర్థి మండిపడ్డారు. రాపూరు మండలానికి చెందిన మరో ఏడు నామినేషన్లు, నెల్లూరు రూరల్ మండలంలో మరో నామినేషన్ అప్పీల్ చేసుకోగా వారికి అదే విధంగా హియరింగ్ వినకుండా ఆర్డర్ కాపీ ఇవ్వడంపై అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారులే టీడీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఏకపక్ష నిర్ణయాలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్

నెల్లూరు ఆర్డీఓ అనూష ఏకపక్ష నిర్ణయంపై వైఎస్సార్‌సీపీ లీగల్ టీం ఉమామహేశ్వరరావు, రోజారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఎన్నికల నామినేషన్‌లో ఏదైనా చిన్నపాటి తప్పులున్నా, ఒక వేళ డిక్లరేషన్ ఇవ్వకున్నా చెక్ లిస్ట్‌లో అవి రాసి మరుసటి రోజు సప్లయ్ చేయమని రిటర్నింగ్ అధికారి చెప్పాలని కోర్టు తీర్పులో ఉందన్నారు. ఆ గైడ్ లైన్స్ పట్టించుకోకుండానే రిటర్నింగ్ అధికారులు రిజెక్ట్ చేయడం దారుణమన్నారు. ఆర్డీఓకు అప్పీల్ చేసుకుంటే ఆమె రాకుండానే ఆర్డర్ కాపీ ఎలా జారీ చేస్తారని న్యాయవాదులు ప్రశ్నించారు. ఆర్డీఓ కార్యాలయం సీసీ కెమెరాల్లో ఆమె కార్యాలయంలో ఉన్నది లేనిది తెలుస్తుందని, కార్యాలయానికి రాకుండానే హియరింగ్ వినకుండా ఆర్డర్ ఇవ్వడంపై న్యాయస్థానంలో తేల్చుకుంటామన్నారు.

ఓటమి భయంతో టీడీపీ కుట్రలు

- వైఎస్సార్‌సీపీ ఎంపీపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- తొలుత ఆమోదించినట్లు నోటీసు బోర్డులో పేరు ప్రచురణ
- ఆ తరువాత టీడీపీ నేతల ఒత్తిడితో తొలగించిన ఆర్వో
- పోలీసులతో అక్రమ కేసు బనాయింపు
- ఖండించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

అక్రమ కేసుపై ఎస్సైతో మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి

సీతారామపురం : స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో టీడీపీ నాయకులు కుట్రలకు తెగబడుతున్నారు. మండల వైఎస్సార్‌సీపీ ఎంపీపీ అభ్యర్థి చింతంరెడ్డి లోకేష్ రెడ్డిని ఎదుర్కోలేక ఆర్వోపై ఒత్తిడి తెచ్చి నామినేషన్‌ను తిరస్కరింపజేయడమే కాకుండా పోలీసుల ద్వారా అక్రమ కేసు బనాయించారు. మండలంలోని సింగారెడ్డిపల్లి ఎంపీటీసీ స్థానం నుంచి ఎంపీపీ అభ్యర్థి లోకేష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనను తప్పుకోవాలని టీడీపీ నాయకులు ఎన్నో ఒత్తిళ్లకు గురిచేశారు. అయినా వెనకడుగు వేయకపోవడంతో టార్గెట్ చేశారు. ఆదివారం రాత్రి మండల పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్లను ఆమోదించిన ఎంపీటీసీ అభ్యర్థుల జాబితాను ప్రచురించారు. అందులో తను పేరును తొలగించారనే సమాచారంతో లోకేష్‌రెడ్డి ఎంపీడీఓ కార్యాలయం వద్దకు వచ్చారు. నోటీసు బోర్డులో తన పేరు ఉండడంతో వెనుదిరిగి వెళుతూ తనను అధికార కూటమి నాయకులు ఒత్తిళ్లకు గురి చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని, పిన్నవయసులో రాజకీయాల్లోకి వచ్చిన తనను ఆదరించాలని ఓటర్లను కోరుతూ ఒక వీడియోను చిత్రీకరించారు. ఇదే అదునుగా భావించిన పలువురు కూటమి నాయకులు ఎంపీడీఓ కార్యాలయ అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి లోకేష్‌రెడ్డిపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేయించినట్టు సమాచారం. దీంతో పోలీసులు లోకేష్‌రెడ్డిని అరెస్ట్ చేసేందుకు రంగంలోకి దిగడంతో మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు సీతారామపురానికి చేరుకుని ఖండించారు. టీడీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఆర్వో తమ అభ్యర్థి పేరును జాబితాలో లేకుండా చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కనీసం తిరస్కరణకు గల కారణాలను తెలుపకుండా ఉన్నతాధికారులతో మాట్లాడుకోవాలని పోలీసుల ద్వారా చెప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు ఓ పథకం ప్రకారం తమ అభ్యర్థి నామినేషన్ తిరస్కరింపజేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కుట్రపూరితంగా నామినేషన్ తిరస్కరణపై కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కాగా ఉదయగిరి సీఐ అంకమ్మరావు ఘటనా స్థలానికి చేరుకుని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిరసనలు చేపట్టకూడదనడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెనుదిరిగాయి.

లోకేష్‌రెడ్డిపై అక్రమ కేసు తగదు

వైఎస్సార్‌సీపీ ఎంపీపీ అభ్యర్థి చింతంరెడ్డి లోకేష్‌రెడ్డిపై కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించడాన్ని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువ నాయకుడు అభినవ్‌రెడ్డి ఖండించారు. సోమవారం వారు అక్రమ కేసు నమోదుపై ఎస్సై వెంకట రాజేష్‌ను ఆరా తీశారు. అధికార కూటమి నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఆర్వో తొలుత ఆమోదించిన లోకేష్‌రెడ్డి నామినేషన్‌ను ఉద్దేశపూర్వకంగా తిరస్కరించడమే కాకుండా, అతనిపై కేసు నమోదుకు అధికారులు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ వ్యవహారం వెనుక ఏదో కుట్ర జరిగిందని అర్థమవుతోందన్నారు. ప్రత్యక్షంగా ఎన్నికల్లో తమ అభ్యర్థిని ఎదుర్కొనే ధైర్యం లేకనే టీడీపీ నాయకులు ఓ పథకం ప్రకారం పేరు తొలగించారని ఆరోపించారు. కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించారని, ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన అధికార యంత్రాంగం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

‘అధికార’ దుర్వినియోగం

- చిట్టమూరు టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా తహసీల్దార్ సతీమణి పోటీ
- ఆమె గెలుపునకు అడ్డుగా ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి
- వ్యవస్థల అండతోనే అక్రమ కేసులు

సాక్షి టాస్క్‌ఫోర్స్: స్థానిక సంస్థల పరిషత్ ఎన్నికల్లో గెలుపొందేందుకు అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతోంది. ఎన్నికల బరిలో ఓ అధికారి సతీమణిని నిలబెట్టి.. ఆమె గెలుపునకు అడ్డుగా ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని లక్ష్యంగా చేసుకుని వ్యవస్థలతో కలిసి అక్రమ కేసులు బనాయించడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా నిలుస్తోంది. అధికార పార్టీకి క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం సన్నగిల్లడంతో ప్రతిపక్ష పార్టీలను ఎన్నికల బరిలోకి దిగనీయకుండా అడ్డదారుల్లో ఏకగ్రీవం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతోంది. జిల్లాలో గూడూరు నియోజకవర్గంలో ఈ దాష్టీకం తీవ్రరూపం దాల్చింది. ఇప్పటి వరకు పోలీస్ వ్యవస్థే అధికార పార్టీకి ఊడిగం చేస్తుంటే.. తాజాగా ఓ అధికారి తన భార్యను ఎన్నికల బరిలో నిలబెట్టి గెలిపించుకునేందుకు ఏకంగా రెవెన్యూ వ్యవస్థను సైతం తాకట్టు పెట్టారు. గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి అరెస్ట్ కుట్రల వెనక మూడు వ్యవస్థలు కలిసి పనిచేసినట్లు తెలుస్తోంది. శ్రీనివాసులురెడ్డి తల్లి సన్నారెడ్డి విజయలక్ష్మి వైఎస్సార్‌సీపీ చిట్టమూరు జెడ్పీటీసీ అభ్యర్థి గా ఎన్నికల బరిలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థిగా చిల్లకూరు మండల తహసీల్దార్ సతీమణి పెళ్లూరు సౌజన్య బరిలోకి దిగారు. అయితే ఇక్కడ వైఎస్సార్‌సీపీ విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చిట్టమూరు మండలంలో జరుగుతున్న దోపిడీలు, దౌర్జన్యాలు మితిమీరడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని ఘోరంగా ఓడిస్తారనే ప్రచారం స్థానికంగా ఊపందుకుంది. ఈ క్రమంలో ప్రత్యర్థులను బరిలోనే లేకుండా చేసేందుకు ఏకంగా స్థానిక ఎమ్మెల్యే సూచనలు మేరకు స్థానిక నాయకులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతిపక్ష పార్టీని టార్గెట్ చేశారు. టీడీపీ తరఫున ఎన్నికల బరిలో నిలిచిన పెళ్లూరు సౌజన్య భర్త చిల్లకూరు తహసీల్దార్ కావడం, ఆయన తిరుపతి జిల్లా రెవెన్యూ అసోసియేషన్‌లో కీలక నేతగా చెలామణి అవుతుండడంతో ఆమెను గెలిపించేందుకు రెవెన్యూ అసోసియేషన్ ద్వారా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కుమారుడిని టార్గెట్ చేసే విధంగా పోలీస్‌లపై ఒత్తిడి తెచ్చారని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడిగా పోటీ చేయాలనుకునే పోలయ్యతో ఫిర్యాదు చేయించి సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డిపై అక్రమ కేసును బనాయించారు. అధికార పార్టీ నేతల ఒత్తిడితో పోలీసులు శ్రీనివాసులురెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. ఇదిలా ఉండగా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీలో చురుగ్గా ఉండే నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఫిర్యాదులు చేయించి అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

పోలీసులు అదుపులోకి తీసుకున్న సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి (ఫైల్)

మద్యం బాటిళ్లు పెట్టి.. అక్రమ కేసులు కట్టి

- టీడీపీకి అనుకూలంగా పోలీసుల వ్యవహార శైలి
- అట్ల శ్రీనివాసులురెడ్డిపై ఎక్సైజ్ కేసు

గూడూరురూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేందుకు పోలీస్ యంత్రాంగం వైఎస్సార్‌సీపీ వర్గీయులపై రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోంది. ఎన్నికల బరిలో నిలిచిన ఆ పార్టీ అభ్యర్థులను లొంగదీసుకునేందుకు పోలీసులు అడ్డదారులు తొక్కుతున్నారు. గూడూరు మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సంతదాసుపల్లి సెగ్మెంట్ వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామలింగాపురం మాజీ సర్పంచ్ అట్ల సంపూర్ణమ్మను ఎంపీపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఇది మింగుడుపడని టీడీపీ నాయకులు ఎలాగైనా ఆమెను పోటీ చేయనీయకుండా కుయుక్తులు పన్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నించారు. చివరకు ఆదివారం అర్ధరాత్రి రామలింగాపురంలోని అట్ల శ్రీనివాసులురెడ్డి నివాసానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రవేశించి అక్రమంగా మద్యం బాటిళ్లు ఉన్నట్లు వీరంగం సృష్టించారు. ఈ క్రమంలో ఇంట్లో నిద్రిస్తున్న మహిళలను పిలిచి మద్యం బాటిళ్లు ఉన్నాయని, ఇంటి యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. అయితే అంతకు ముందుగానే మహిళలతో పోలీసులు ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారా.. లేదా అని ఆరా తీశారు. సీసీ కెమెరాలు లేవని చెప్పడంతో పోలీసులు వారి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. దీంతో అనుమానం వచ్చిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మద్యం బాటిళ్లు మీరే తీసుకొచ్చిపెట్టి, మీరే వీడియో తీసుకుని, ఇంట్లో నిద్రిస్తున్న మమ్మల్ని లేపి ఇందుకు సాక్షులుగా ఉపయోగించుకుంటారా? అంటూ ప్రశ్నించారు. కుటుంబ సభ్యులు పోలీసులు చేస్తున్న రెక్కీని వీడియో తీసేందుకు ప్రయత్నిస్తే పోలీసులు సెల్‌ఫోన్లు లాక్కునే ప్రయత్నం చేశారు. అనంతరం పోలీసులు సంపూర్ణమ్మ భర్త అట్ల శ్రీనివాసులురెడ్డిపై ఎక్సైజ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అట్ల శ్రీనివాసులురెడ్డి నివాసంలో మాట్లాడుతున్న సమన్వయకర్త గురవయ్య

సునీల్ రాజ్యాంగం నడుస్తోంది
సమన్వయకర్త బూదూరు గురవయ్య

గూడూరు నియోజకవర్గంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో పాశం సునీల్‌కుమార్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త బూదూరు గురవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అర్ధరాత్రి రామలింగాపురంలో పోలీసులు చేసిన దుశ్చర్యలు తెలుసుకున్న గురవయ్య వెంటనే అట్ల శ్రీనివాసులురెడ్డి ఇంటికి చేరుకుని జరిగిన ఘటనపై ఆరా తీశారు. గురవయ్య మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కొంత మంది వ్యక్తులతో మద్యం బాటిళ్లను పెట్టించి కేసులు పెట్టించాలని చూశారన్నారు. ఆ ప్రాంతంలో చుట్టు పక్కల వారు గమనించి పట్టుకుని నిలదీయడంతో అక్కడ కాపు కాచి ఉన్న పోలీసులు, రెవెన్యూ అధికారి ఏమీ తెలియని అమాయకులుగా పరారయ్యారన్నారు.

12 జెడ్పీటీసీలు, 218 ఎంపీటీసీల నామినేషన్ల విత్‌డ్రా

- నేటి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు

నెల్లూరు (పొగతోట): జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరుగుతోంది. రెండో రోజు సోమవారం 12 మంది జెడ్పీటీసీ అభ్యర్థులు, 218 మంది ఎంపీటీసీ అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. రెండు రోజులకు సంబంధించి 13 జెడ్పీటీసీలు, 244 ఎంపీటీసీల అభ్యర్థులు నామినేషన్లు ఉసంహరించుకున్నారు. జెడ్పీ చైర్మన్ రేసులో ఉన్న కీలక టీడీపీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్ల ఉపసంహరణ సమయం ఉంటుంది. 35 మండలాల్లో 249 నామినేషన్లను అధికారులు ఓకే చేశారు. 249 నామినేషన్లల్లో 13 నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. 440 ఎంపీటీసీలకు సంబంధించి 2,224 నామినేషన్లను అధికారులు ఓకే చేశారు.

వీరే విత్ డ్రా చేసుకున్న అభ్యర్థులు

గండవరం సుగుణ (ముత్తుకూరు, వైఎస్సార్‌సీపీ), వంటేరు వేణుగోపాల్‌రెడ్డి (నెల్లూరు రూరల్, టీడీపీ)
కంచనపల్లి శివకుమార్ (నెల్లూరు రూరల్, టీడీపీ), ఇండ్ల శివయ్య (నెల్లూరు రూరల్, బీఎస్పీ)
మారుబోయిన శ్రీనివాసులు (కోవూరు, బీజేపీ),
స్వాతి ముడి (ఏఎస్‌పేట, వైఎస్సార్‌సీపీ)
కొండ్రెడ్డి విజయమ్మ (ఉదయగిరి, వైఎస్సార్‌సీపీ), కొండా సుజాత (ఉదయగిరి, వైఎస్సార్‌సీపీ)
పద్మజ మసర్ల (కలిగిరి, టీడీపీ), జానా లక్ష్మీ ప్రసన్న (టీపీగూడూరు, టీడీపీ)
వెందోటి శారద (సైదాపురం, వైఎస్సార్‌సీపీ),
వంటేరు మహేంద్ర (అల్లూరు, బీజేపీ)

మింగను మెతుకూ కష్టమే

➡ వెంకటేశ్వరపురానికి చెందిన చాంద్‌బాషాది చిన్నకుటుంబం. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కార్మికుడిగా నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు సంపాదిస్తున్నాడు. గతంలో సంపాదన ఇంటి అద్దె, నిత్యావసర సరుకులు, ఇతర ఖర్చులకు అంతంత మాత్రంగా సరిపోయేది. ప్రస్తుతం పెరిగిన ధరలతో సంపాదనకు మించి ఖర్చులు అవుతున్నాయని, అవసరానికి చేతిలో చిల్లిగవ్వ మిగలడం లేదని చాంద్‌బాషా వాపోతున్నాయి.

- మండుతున్న నిత్యావసరాలు
- పైపైకి ఎగబాకుతున్న బియ్యం ధరలు
- కిలో రూ.88కు చేరిన సన్నబియ్యం
- నెలరోజుల్లోనే కిలోపై రూ.20 మేర పెరుగుదల
- పప్పులది అదే పరిస్థితి
- కోయకుండానే కన్నీరు తెప్పిస్తున్న ఉల్లిపాయలు
- కొనకుండానే ఉడుకుతున్న కూరగాయలు



నెల్లూరు(పొగతోట): కూటమి ప్రభుత్వం సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. నిత్యావసరాల ధరలను కట్టడి చేయకుండా పెనుభారం మోపుతోంది. బహిరంగ మార్కెట్లో నిత్యావసరాల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. బియ్యం, పప్పుల ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఉల్లిపాయలు కోయకుండానే కన్నీరు తెప్పిస్తున్నాయి. పెరిగిన ధరలను చూసి మింగను మెతుకూ కష్టమవుతోందని సామాన్యులు వాపోతున్నారు.

కొండెక్కిన పప్పులు

జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. 36 మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 6.29 లక్షల గృహాలు ఉన్నాయి. 24.16 లక్షల మంది ప్రజలు జీవిస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు లక్షల సంఖ్యలో ఉన్నాయి. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట కేంద్రంగా జిల్లా వ్యాప్తంగా నిత్యావసర సరుకులు సరఫరా అవుతున్నాయి. కావలి, గూడూరు ప్రాంతాల నుంచి చుట్టుపక్కల గ్రామాలకు సరుకుల రవాణా చేస్తున్నారు. స్టోన్‌హౌస్‌పేటలో సుమారు వేయికిపైగా నిత్యావసర సరుకుల హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు ఉన్నాయి.గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రస్తుతం కందిపప్పు కేజీ రూ.150 నుంచి రూ.170 వరకు విక్రయిస్తున్నారు. మినపప్పు కేజీ రూ 120 నుంచి 130, పల్లీలు కేజీ రూ.180, చింతపండు కేజీ రూ.240లకు అమ్ముతున్నారు. పంచదార ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. గత రెండు నెలల కిందట వరకు కేజీ రూ.37 నుంచి రూ.45 వరకు ఉండేది. ప్రస్తుతం కేజీ రూ.50 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. పాలు, పంచదార, టీ, కాఫీ పొడుల ధరలు పెరగడంతో టీ, కాఫీ సెంటర్లలో ధరలను సైతం పెంచారు. గతంలో టీ రూ.10 ఉండగా ప్రస్తుతం రూ.15కు పెంచారు.

బియ్యం ధరలకు రెక్కలు

బియ్యం ధరలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిత్యావసర వస్తువుల్లో బియ్యం అత్యంత కీలకం. వాటి ధరల పెరుగుదల నేరుగా కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై ప్రభావం చూపుతోంది. గత నెలలో సన్నబియ్యం 25కిలోల బస్తా ధర రూ.1700 ఉండగా, ప్రస్తుతం రూ.2,200కు చేరింది. నెలరోజుల వ్యవధిలోనే బస్తాపై రూ.500 మేర ధర పెరిగింది. దీంతో సామాన్య ప్రజలు సన్న బియ్యం కొనుగోలుకే అధిక మొత్తాన్ని వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది.

హోటళ్లలో భోజనం ధరల పెంపు

నిత్యావసరాలు, కూరగాయల ధరల పెరుగుదలతో హోటళ్లలో భోజనం, అల్పాహార ధరలను పెంచారు. గతంలో నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో రూ.90 ఉండే ప్లేట్ భోజనం ప్రస్తుతం రూ.110కు పెంచారు. తోపుడు బండ్లపై రూ.5 ఉండే దోశను ప్రస్తుతం రూ.10 చేశారు.

రైతుబజార్లలో ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు

బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు నియంత్రించేలా చర్యలు చేపడుతున్నాం. రైతు బజార్లల్లో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశాం. నాణ్యమైన బియ్యం తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఇప్పటి వరకు 35 టన్నుల బియ్యం విక్రయించాం. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి.
–పుల్లయ్య, డీఎస్‌ఓ

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో..

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చిన్న కుటుంబం జీవించడానికి నెలకు నిత్యావసర సరుకులకు రూ.5వేలు వరకు ఖర్చు చేసే వారు. ప్రస్తుత కూటమి పాలనలో పెరిగిన ధరలతో నెలకు రూ 8 వేలకుపైగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రెండేళ్ల క్రితం 25 కేజీల బియ్యం బస్తా ధర రూ.1200 నుంచి రూ.1300 వరకు ఉండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రూ.2,200కు విక్రయిస్తున్నారు. ఇలా కందిపప్పు, మినపప్పు, తదితర నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఉల్లిపాయలు సైతం కేజీ రూ.60 నుంచి రూ.70కు విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలు అదే విధంగా మండిపోతున్నాయి. ఏ రకం పట్టుకున్న కేజీ రూ.50 నుంచి రూ.60 వరకు పలుకుతున్నాయి. బియ్యం, నిత్యావసర సరుకుల, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు అల్లాడిపోతున్నాయి.

నిత్యావసర సరుకులు	ప్రస్తుత ధరలు	రెండేళ్ల క్రితం ధరలు
కందిపప్పు	రూ.150-170	రూ.90-100
మినపప్పు	రూ.130- 150	రూ.80-90
పెసరపప్పు	రూ.140-150	రూ.100-110
చింతపండు	రూ.200-240	రూ.140-160
రిఫైన్డ్ ఆయిల్	రూ.170-180	రూ.90-110
వేరుశనగ పప్పు	రూ.160-180	రూ.110- 120
పంచదార	రూ.50-70	రూ.35-45
సన్నబియ్యం (25 కేజీలు)	రూ.2,100-2,200	రూ.1200-1300

క్లుప్తంగా

మన భాషకు చిరునామా విశిష్ట అధ్యయన కేంద్రం

• నూతన సంచాలకురాలు ప్రొఫెసర్ యద్దనపూడి రెడ్డి శ్యామల

శ్యామలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంపత్ కుమార్

వెంకటాచలం: ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం మన భాషకు చిరునామా అని నూతన సంచాలకురాలు ప్రొఫెసర్ యద్దనపూడి రెడ్డి శ్యామల అన్నారు. మండలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న కేంద్రంలో సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పూర్వ సంచాలకులు ప్రొఫెసర్ మాడభూషి సంపత్‌కుమార్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ భాషా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ బసవరాజ కొడగుంటి, ప్రాచీన భాషల సమన్వయకర్త డాక్టర్ ఎల్ఆర్ ప్రేమ్‌కుమార్ వెబ్ ద్వారా ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు గంగిశెట్టి శివకుమార్, చిన్ని నారాయణరావు, గోవిందరాజుల సుభద్రాదేవి, బొగ్గరపు రాఘవేంద్రమూర్తి, తలారి వాసుకొండయ్య, పద్మప్రియ, దివ్య, జయప్రకాష్ పాల్గొన్నారు.

కండలేరులో నీటి నిల్వ

రాపూరు: కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 16.809 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 70, లోలెవల్ కాలువకు 10, పిన్నేరు కాలువకు 5, మొదటి బ్రాంచ్ కాలువకు 7 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

టీడీపీపై వ్యతిరేకతతో వైఎస్సార్‌సీపీలోకి వలసలు

• మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకన్నపాళెం టీడీపీ నాయకులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన గోవర్ధన్‌రెడ్డి

కాకాణితో నారికేళ్లపల్లి పంచాయతీ నాయకులు

తోటపల్లిగూడూరు/ముత్తుకూరు(పొదలకూరు): సర్వేపల్లిలో తెలుగుదేశంపై వ్యతిరేకతతో వైఎస్సార్‌సీపీలోకి వలసలు వెల్లువెత్తుతున్నట్టుగా మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే నాటికి టీడీపీ ఖాళీ అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. నెల్లూరులోని కాకాణి నివాసంలో ఆదివారం రాత్రి, సోమవారం ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముత్తుకూరు మండలం నారికేళ్లపల్లి పంచాయతీ సుబ్బారెడ్డిపాళెం, ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు, తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాళెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరినట్టు చెప్పారు. నారికేళ్లపల్లి పంచాయతీకి చెందిన కాటంరెడ్డి వసంతకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలపాక మురళి, అత్తిపాటి శ్రీనివాసులు, తాండ్ర రాంబాబు, ఆలపాక వెంకటరమణమ్మ, దద్దోలు కిషోర్‌బాబు, బల్లెం కోదండయ్య, కొండాపురం పెదపుట్టయ్య, తాడిపర్తి వేణు, కొండాపురం చినపుట్టయ్య, ఆమలూరు దివాకర్, కమ్మంపాటి చిన పెంచలయ్య, కొండాపురం నవీన్, ఆమలూరు సుబ్రహ్మణ్యం, తాటిపర్తి భారత్ ఉన్నట్టు తెలిపారు. వెంకన్నపాళెం గ్రామం నుంచి గడ్డం శేషయ్య, పాముల చంద్రశేఖర్, బల్లెం సుధాకర్, బొమిడి సుమన్, బల్లెం పవన్, చింత సురేంద్ర, పి.కృష్ణ, గడ్డం రాజా, బొమిడి సుభాష్, ఆకాష్, పుచ్చలపల్లి సిద్ధు, బల్లెం పోలయ్య, దుడ్డి రంగయ్య, బోయిన పోలయ్య, గడ్డం సుబ్బరాయులు వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నట్టు వెల్లడించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ రోజురోజుకూ బలహీనపడుతోందన్నారు. సోమి రెడ్డి నిర్లక్ష్యానికి గురైన నాయకులు తమ పార్టీలో చేరుతున్నట్టు పేర్కొన్నారు. సోమిరెడ్డి వ్యవహారశైలి వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నట్టు స్వయంగా టీడీపీ నాయకులు వెల్లడిస్తున్నట్టు చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు

నెల్లూరు(బారకాసు): ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల కోసం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ వైఓ. నందన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27, 28 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు బృందాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న నెల్లూరు నగరపాలక సంస్థ, ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రానికి వచ్చేవారు ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన డ్యూటీ ఆర్డర్ కాపీని తప్పనిసరిగా తీసుకురావాలని తెలియజేశారు.

నిమ్మ ధరలు (కిలో)
పెద్దవి : రూ.120
సన్నవి : రూ.70
పండ్లు : రూ.40

లంచం కేసులో వీఆర్వోకు మూడేళ్ల జైలు

నెల్లూరు(లీగల్): రైతు పొలానికి సంబంధించి టైటిల్ డీడ్, పాస్‌బుక్ ఇవ్వడానికి లంచం తీసుకున్నాడని నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామ అప్పటి వీఆర్వో సీహెచ్ రామనారాయణకు శిక్ష పడింది. మూడేళ్ల జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జి.గీత సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. బైరెడ్డిపల్లి మండలం రామనపల్లి గ్రామానికి చెందిన కంపనగిరి సుబ్రహ్మణ్యం లక్కనపల్లి పంచాయతీలో 2.08 ఎకరాల పొలం కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి టైటిల్ డీడ్, పాస్‌బుక్ మంజూరు కోసం మార్చి 2013లో మీ-సేవ ద్వారా రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం లక్కనపల్లి పంచాయతీ వీఆర్వో రామనారాయణను టైటిల్ డీడ్, పాస్‌బుక్ ఇవ్వాలని సుబ్రహ్మణ్యం పలుమార్లు అడిగాడు. వాటిని మంజూరు చేయడానికి వీఆర్వో రూ.15 వేలు లంచం డిమాండ్ చేశాడు. చివరికి రూ.10 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని సుబ్రహ్మణ్యం తిరుపతి ఏసీబీ అధికారులకు 2013 సంవత్సరం ఆగస్టు 16వ తేదీన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మరుసటి రోజు పలమనేరులోని మానస హోటల్ సమీపంలో ఉన్న రామనారాయణ వద్దకు సుబ్రహ్మణ్యం వెళ్లి లంచం డబ్బులు ఇస్తూ ఉండగా ఏసీబీ అధికారులు దాడి చేసి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో పైమేరకు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ త్రివేణి వాదించారు.

జెడ్పీటీసీ అభ్యర్థి ఖర్చు రూ.8 లక్షలు

• ఎంపీటీసీకి రూ.4 లక్షలు • 1,665 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

నెల్లూరు(పొగతోట): జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం రోజువారీ ఖర్చులను ఆయా మండల కార్యాలయాల్లో పరిశీలకులకు అందజేయాలి. జెడ్పీటీసీ అభ్యర్థి ఖర్చు రూ.8 లక్షలు, ఎంపీటీసీకి అయితే రూ.4 లక్షలకు మించకూడదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారం చేయొచ్చు. నవంబర్ 3వ తేదీన పోలింగ్ జరుగుతుంది. 5వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. జిల్లా వ్యాప్తంగా 12,85,840 మంది ఓటర్లున్నారు. 1,665 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక పోలింగ్ నిర్వహించే తేదీకి 48 గంటల ముందు ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముగించాలి. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించనున్నారు. అక్కడే ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆత్మకూరులోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల, విడవలూరులోని జీవనజ్యోతి జూనియర్ కళాశాల, ఉదయగిరిలోని మేకపాటి గౌతంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కావలిలోని పీబీఆర్ విశ్వోదయ కళాశాల, గూడూరులోని ఎస్వీ ఆర్ట్స్ అండ్ డిగ్రీ కళాశాల, నెల్లూరులోని వీఆర్ ఐపీఎస్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేశారు.

బాలుడి ప్రాణం తీసిన గుంత

• ఈతకెళ్లి మృత్యువాత

చిట్టమూరు: అక్రమంగా జరిపిన మట్టి తవ్వకాలు బాలుడి పాలిట శాపంగా మారాయి. తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చాయి. బాలుడు చెరువులో ఈతకెళ్లి నీటిలో మునిగిపోయి మృతిచెందిన ఘటన మండలంలోని మొలకలపూడిలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. ఆ గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు, పాపమ్మల కుమారుడు అంకయ్య (7) ఆదివారం గ్రామంలోని చిన్నారులతో సమీపంలో ఉన్న చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లాడు. కాగా చెరువులో ఇటీవల అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడంతో ఆ ప్రాంతంలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయం తెలియని చిన్నారి ఈత కొడుతూ గుంతల్లో చిక్కుకుని మృతిచెందాడు. తోటి చిన్నారులు గమనించకుండా వెళ్లిపోయారు. అయితే సాయంత్రం వరకు అంకయ్య ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు వెతికారు. సోమవారం ఉదయం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన వారు అంకయ్య మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం లేదు.

జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక

• కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
• అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

నెల్లూరు(అర్బన్): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారడంతో జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక జారీ అయింది. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాలతోపాటు నెల్లూరు జిల్లాలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తీరం దాటే సమయంలో బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ హిమాన్షు శుక్లా అప్రమత్తమయ్యారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, మూడురోజులపాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఆర్డీఓలకు తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలని రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీసు అధికారులను ఆదేశించారు. బీచ్‌లలో పర్యాటకుల ప్రవేశాన్ని నిలిపివేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

• భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 0861 – 2331261, 79955 76699, 1077 నంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారాన్ని స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసేందుకు రెవెన్యూ సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు కేటాయించారు.

• తుఫాన్ ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. కొత్తకోడూరు, మైపాడు, రామతీర్థం, తూపిలిపాళెం తదితర తీర ప్రాంతాల్లో సముద్రం 6 నుంచి 8 మీటర్ల మేర ముందుకు చొచ్చుకొచ్చింది. దీంతో మత్స్యకారులు తమ వలలు, పడవలను ఒడ్డుకు చేర్చుకున్నారు. ఆకాశం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తున్నాయి.

శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కౌంటర్‌ను ప్రారంభిస్తున్న షమీమ్

నెల్లూరు సిటీ: ఆర్టీసీ డిపో–1లో శబరిమల, శైవక్షేత్రాలకు ప్రత్యేక ప్యాకేజీలతో బస్సులను ఏర్పాటు చేసినట్లుగా ప్రజారవాణా అధికారి షేక్ షమీమ్ తెలిపారు. నెల్లూరులోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రత్యేక టికెట్ కౌంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అమరావతిలోని అమరారామం, భీమవరంలోని సోమారామం, పాలకొల్లులోని క్షీరారామం, ద్రాక్షారామంలోని భీమేశ్వరాలయం, సామర్లకోటలోని కుమారారామం క్షేత్రాలకు బస్సులు నడుస్తాయన్నారు. నెల్లూరు మినీ బస్టాండ్ నుంచి నవంబర్ 14, 15, 21, 22, 23, 28, 29 తేదీలతోపాటు డిసెంబర్ 5, 6 తేదీల్లో ఉదయం 9 గంటలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయన్నారు. రిజర్వేషన్ల కోసం 99592 25653, 0861–2323333 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. శబరిమలకు ప్రత్యేక బస్సులు పెట్టామన్నారు. వెళ్లే దారిలో కాణిపాకం, భవానీ, ఎరిమేలి, పంబ వద్ద నిలుపుతామన్నారు. తిరిగి వచ్చే సమయంలో కుర్తాళం, మధురై, చెన్నై, మేళమరువత్తూర్‌లలో ఆగుతుందన్నారు. బస్సును బుక్ చేసుకుంటే ఏడు గురికి ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. నవంబర్ 16, 19, 20, 22, 26, 27, 29, డిసెంబర్ 3, 4, 6, 11, 12, 14, 16, 19, 20, 24, 25, 26, 28, 30, జనవరి 2, 9 బస్సులు అందుబాటులో ఉంటాయని వివరాలకు 99592 25653, 73829 26439 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

పోలీసుల తీరు అన్యాయం

• రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఫైర్

మాట్లాడుతున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: బోగోలు మండలం కోళ్లదిన్నెలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కావలి తుమ్మలపెంట బస్టాండ్‌లో రాత్రివేళ ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మారణాయుధాలతో దాడి చేసిన ఘటనలో పోలీసుల తీరు అన్యాయంగా ఉందని కావలి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నామినేషన్ వేశారన్న నెపంతో ఇద్దరిపై దాడి చేసి, తలలు పగులగొట్టి చంపేందుకు ప్రయత్నిస్తే.. పోలీసులు దాడికి పాల్పడిన వారికి, బాధితులకు ఒకే సెక్షన్లు పెట్టి చేతులు దులుపుకొన్నారని మండిపడ్డారు. డీఎస్పీ వీవీ రమణకుమార్‌ను పట్టణంలో సోమవారం ప్రతాప్‌కుమార్‌రెడ్డి కలిసి దాడి జరిగిన తీరును వివరించారు. అధికార పార్టీకి చెందిన వారు సాగిస్తున్న రౌడీయిజాన్ని కూడా తెలియజేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రసన్న అనే పచ్చపార్టీ కార్యకర్త ఆగడాలు శ్రుతిమించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల వృద్ధుడని కూడా కనికరం లేకుండా తల పగులగొట్టి, ఒళ్లంతా కుళ్లపొడిచి పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. గ్రామంలో రౌడీయిజమే పనిగా పెట్టుకుని ఆయన రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళలతో అనుచితంగా ప్రవర్తించడం, చివరకు ఇళ్ల ముంగిళ్లలో వేసుకున్న ముగ్గులను కూడా చెరిపేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలోనూ వైఎస్సార్‌సీపీ వారిపై అన్యాయంగా దాడులకు తెగబడ్డారన్నారు. బాధితులు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆస్పత్రిలోకి చొచ్చుకొచ్చి మరీ దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దీని వెనుక ఎమ్మెల్యే ప్రోత్సాహం లేదా అని ప్రశ్నించారు. ఇలాంటివి ఎంతోకాలం సాగవని, ముందు ముందు వాటి పర్యవసానాలు చూస్తారని హెచ్చరించారు. ఇలాంటి దుశ్చర్యలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఇలాంటివి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోకపోతే వైఎస్సార్‌సీపీ క్యాడర్ అంతా డీఎస్పీ కార్యాలయం ముందు కూర్చోక తప్పదని స్పష్టం చేశారు.

ఏసీ స్టేడియంలో క్రీడా ఎంపికలు

రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారులు

నెల్లూరు(టౌన్): నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో ఎంపికలను నిర్వహించారు. అథ్లెటిక్స్, హాకీ అండర్ – 19, కబడ్డీ, ఖోఖో, యోగా అండర్ – 17, కరాటే, స్క్వాష్‌లో అండర్ – 14, 17, 19 విభాగాల్లో ఎంపికలు జరిగాయి. ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర జట్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ మల్లికార్జున, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్.. నిండు ప్రాణాలు బలి

• వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి

బైక్ వాటర్ సర్వీస్ చేస్తుండగా..

మొహిద్దీన్ (ఫైల్)

పొదలకూరు: పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఉన్న యమహా షోరూమ్‌లో సోమవారం విద్యుదాఘాతానికి గురై ఓ మెకానిక్ మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. నెల్లూరులోని డైకస్ రోడ్డుకు చెందిన ఎస్‌కే మొహిద్దీన్ (28) పొదలకూరులోని యమహా షోరూమ్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. రోజూ నెల్లూరు నుంచి వచ్చి విధులు నిర్వహించి తిరిగి వెళ్లేవాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం షోరూమ్‌కు వచ్చిన మొహిద్దీన్ బైక్‌కు వాటర్ సర్వీస్ చేసేందుకు గన్‌తో నీరు పడుతుండగా విద్యుత్ సరఫరా జరిగి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై ఎం.శివరాకేష్ ఘటనా స్థలంలో ప్రాథమిక వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు.

వేపినాపిలో షిఫ్ట్ ఆపరేటర్

రవీంద్ర మృతదేహం

రాపూరు: మండలంలోని వేపినాపిలో సోమవారం విద్యుదాఘాతానికి గురై కాంట్రాక్ట్ షిఫ్ట్ ఆపరేటర్ రవీంద్ర (35) మృతిచెందాడు. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామంలో స్తంభాలకు రవీంద్ర విద్యుత్ లైట్లు బిగిస్తుండగా షాక్‌కు గురై కిందపడి చనిపోయాడు. అతనికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేశారు.

ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक | Indian Bank | इलाहाबाद ALLAHABAD

నెల్లూరు బ్రాంచ్, గాంధీ బొమ్మ దగ్గర, సాయి విశ్వనాథ షాపింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-524001.

చరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జీ చేసిన దిగువ తెలిపిన చరాస్తులను ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు చరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం తేది.**25-10-2026** నాటికి ఓసిసి ఖాతా నెం.**6594678189**కు రూ.**26,02,65,998/-** (అక్షరాల ఇరవై ఆరు కోట్ల రెండు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు టర్మ్‌లోన్ ఖాతా నెం.**694678214**కు రూ.**4,03,32,915/-** (అక్షరాల నాలుగు కోట్ల మూడు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే) మొత్తం బకాయి రూ.**30,05,98,913/-** (అక్షరాల ముప్పై కోట్ల ఐదు లక్షల తొంబై ఎనిమిది వేల తొమ్మిది వందల పదమూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.**26.10.2026** నుండి తదుపరి వడ్డీ, ఖర్చు, ఇతర చార్జీలు మరియు వ్యయాలతో కలిపి రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.**20-11-2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : 1) మెస్సర్స్ జోషిక పివిసి పైప్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి మల్లి రజని, సర్వే నెం.206/3, పోతిరెడ్డిపాలెం (గ్రా), కోవూరు (మం), ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524137. 2) శ్రీమతి మల్లి రజని (ప్రొప్రయిటర్), భర్త : మల్లి ప్రసన్న కుమార్, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.
హామీదారులు : 1) శ్రీ మల్లి ప్రసన్న కుమార్, తండ్రి శ్రీ మల్లి శంకర రావు, డి.నెం.24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.
2) శ్రీ మల్లి ప్రసన్న కుమార్, (మరణించిన శ్రీ మల్లి శంకర రావు గారి చట్టరీత్యా వారసుడు), డి.నెం. 24-2-1846, 8వ వీధి, రామ్‌జీ నగర్, నెల్లూరు-524002.

DETAILED DESCRIPTON OF THE LIST OF MACHINERY:

Sl No	Item Details	Make Of Machinery / Supplier	Serial No. / Model Number	Year Of Mfg / Purchase Year	Technical Specification Of Machine	Qty	Units
1	Fully Automatic Micro Processor Extrusion Machine (Uts - 450 Kg/Hr With Equipment)	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
2	Machine - Cutter Alfa Level Uts - 450 & Others	Unique Machinery, Ahmedabad	Na	2018	Uts 450 Kg / Hr	1	Set
3	Die Head P-250 With 110 Mm Die Ring , Mandrel, Sizer And	Unique Machinery, Ahmedabad	Na	2018	P 250 With 110 Mm Die Ring	1	Set
4	Main Panel With Capacitor Panel Of 100 Kvar	Pavani Switch Gears	Na	2018	100 Kvar	1	Set
5	High Speed Heater Cooler Mixer Dhm 250 R- Dcm 600	Digicon Machinery	Na	2018	Dhm 250 R - Dcm 600	1	No
6	Screw Barrel Set Kts 250 & 350	Tirupati Industries	Na	2018	Its 250 & 350	1	Set
7	Plastic Testing Equipment	Kaiser Technic	Na	2018		1	Set
8	Thermoforming Socketing Machinery And Other Parts	Master Preci Tools	Na	2018		1	Set
9	Frp Bottle Type Colling Tower 80 Tr	Chill Equipment	Na		80 Tr	1	Set
10	12 Tr Water Chiller And 30 Tr Cap Plate Heat Exchanger	Vanguard Cool Tech Engineers	Na	2018	12 Tr	1	Set
11	Ups Online	Riello Power India Pvt Ltd	Na	2018	160 Kva	1	Set
12	Printing Equipments With Accessories Etc	Control Print	Na	2018		2	Set
13	High Speed Heater Cooler Mixer With Hopper Loader	Digicon Machinery	Na	2018		1	Set
14	Automatic Servo Control Voltage Stabilizer Model 200 Kva	Consul Neowatt	Na	2018	200 Kva	1	No
15	Ups Online 80 Kva	Consul Neowatt	Na	2018	80 Kva	1	Set
16	Dg Set 250 Kva	Ashok Leyland / Durga Generators	Na	2018	250 Kva	1	Set
17	Thermoforming Socketing Machinery And Other Parts	Maters Prec Tools	Na	2018		1	Set
18	Screw And Barrel Set & Tank Kts 650 & Utr 450	Indo Tech Plastics	Na	2018	Kts 650 & Utr 450	1	Set
19	Extruder Kts 650 Down Stream Line	Windsor Machines Limited	Na	2018	Kts 650	1	Set
20	Extruder Kts 650 Assembly - 28 L/D	Windsor Machines Limited	Na	2018	Kts 650 Assembly - 28 L/D	1	Set
21	Transformer 315 Kva With Out Oltc		Na	2018	315 Kva	1	No
22	Lt Cables	Various Make	Na	2018	Various Rating And Size	1	Lot
23	Lab Equipment	Various Make	Na	2018	Various Rating And Size	1	Set
24	Air Compressor	Ingersollrand	2475d	2018	7.5 Hp	1	Set
25	Air Compressor	Ingersollrand	Na	2018	Na	1	Set
26	Pvc Water Tank	Na	Na	2018	1000L	1	No

రిజర్వు ధర : రూ. 36,60,000/- | **ధరావతు : రూ. 3,66,000/-**
బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- | **ఆస్థి ఐడి నెం. : IDIB6594678214**

ఆస్థి పై ఏవైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 20-11-2026, ఉ॥ 11.00 గం. నుండి మ॥ 02.00 గం. ల వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కొరకు దయచేసి **PSB Alliance Pvt Ltd** హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220, ఇమెయిల్ support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు **EMD** స్థితి కోసం దయచేసి support.BAANKNET@psballiance.com ను సందర్శించగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నంబర్ 82912 20220 ను సంప్రదించండి.
బిడ్డర్లు (https://baanknet.com) వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.
మరిన్ని వివరములకు అధీకృత అధికారి- 96297 54236, ఆస్థి తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.:99591 33534

తేది : 26.10.2026
ప్రదేశం : నెల్లూరు

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, నెల్లూరు బ్రాంచ్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

TOLET COMMERCIAL
■ Brindavanam Central Bank building 2nd floor 800 SFT for rent, commercial purpose only opposite to Ganesh mess. 99630 14114 [G-10691]

SERVICES
■ లేక్ కంపెనీ అన్ని రకాల రుణాల సలహాలు అందిస్తుంది. ఆస్తి, ప్రాజెక్ట్, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, గృహ, గ్రూప్ రుణాల సలహాలు. ఏజెంట్లకు స్వాగతం. 8961920779 [G-46]

TRAINIG
■ నిరుద్యోగ యువతీ యువకులకు Solar, Mobile Technician, Computers & Spoken English లలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. శిక్షణా కాలంలో ఉచితంగా భోజనం, Hostel కలదు. Ph : 9949921480. [NA-7621]

WANTED
■ Wanted Sales Men & Women, Minium 2 to 3 Years Exp in Jewellery Field.Salary.15 to 18k, Jeevan Silver Palace -Nellore. Cont : 94907 26351. [NA-4119]
■ Wanted Female Tally Accountent (freshers also) for Viranchi Marketing & Commissions, Nellore. Call: 9701955118, 9246431118. [NA-26844]
■ రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో టార్గెట్స్ లేకుండా పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన స్త్రీ ఒకరు అర్జెంటు గా కావలెను. సంప్ర. 9966505777, 9494364444. [N-785397]
■ మా హాస్పిటల్ నందు పనిచేయుటకు BSc నర్సింగ్, ఫార్మసీ మరియు కార్ డ్రైవర్, PRO, సిబ్బంది వీడియో గ్రాఫర్, ఎడిటోరియల్ లేడీ యాంకర్ కావలెను.సంప్ర. 93462 39239. [NA-11763]
■ ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్ పేట) నెల్లూరు రూరల్. Ph. 9100574129, 9866546060 [NA-5930]

CHANGE OF NAME
I, AKULA VENKATA SIBBA RAO (Old Name), Resident of D.No.19-462,Chinna Bazar, Nellore, SPSR Nellore District (A.P) hereby declare that I have changed my name as AKULA VENKATA SUBBA RAO S/o AKULA SURYA NARAYANA (New Name). Henceforth, I will be known as AKULA VENKATA SUBBA RAO

CHANGE OF SURNAME
I, ALULA RAVI (Old Name), Resident of D.No.19-462, Chinna Bazar,Nellore, SPSR Nellore District (A.P) hereby declare that I have changed my Surname as AKULA RAVI S/o AKULA VENKATA SUBBA RAO (New Name). Henceforth, I will be known as AKULA RAVI

■ Sahil వాచ్ షోరూంలో పని చేయుటకు వాచ్ మెకానిక్స్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. హోటల్ మినర్వా గ్రాండ్ ప్రక్కన, దర్గామిట్ట, నెల్లూరు. 9912395760 [NA-26846]
■ Airtel లో పనిచేయుటకు టెక్నీషియన్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను, జీతం :12500 + డైలీ ఇన్సెంటివ్స్ (or) 25000 ph: 91776 26222, 91775 41777. [NA-26847]
■ నెల్లూరు RTC బస్టాండు దగ్గర మెడికల్ షాపులో పనిచేయుటకు Male/Female స్టాఫ్ మరియు అకౌంటెంట్ వెంటనే కావలెను. సంప్రదించండి : 75698 97700. [NA-26819]
■ అంజనా ఎస్టేట్ బిల్డర్స్ నందు వర్క్ చేయుటకు అనుభవజ్ఞులైన సైట్ (లే ఔట్స్) ఇంజనీర్లు, మార్కెటింగ్ సిబ్బంది , ఆఫీస్ బాయ్ కావలెను సంప్రదించండి : 9996780678 [NA-26818]
■ శ్రీ బాలాజీ ఆటోమొబైల్స్ హీరో స్పేర్ పార్ట్స్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం : 11,000/-+ OT's. సంప్ర॥ ఇనమడుగు సెంటర్, కోవూరు రోడ్, నెల్లూరు. ✆ 91000 66739. [O-802570]
■ Zepto Warehouse పని చేయడానికి పికర్స్ & ప్యాకర్స్ కావలెను. 26 సంవత్సరాల లోపు. ఫోన్ : 9989154359 [HA-10840]
■ KTM బైక్ షోరూం నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సర్వీస్ అడ్వైజర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర॥ HDFC బ్యాంక్ ఎదురుగా వేదాయపాళెం నెల్లూరు. 70135 69269. [NA-1071]

సర్టిఫికెట్ పోయింది
నేను, వెలమల చరణ్, తండ్రి పేరు వెలమల రమణ మూర్తి, నివాసి: వైఎస్ఆర్ నగర్, 17వ వీధి, కొత్తూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నేను జిరాక్స్ తీయడానికి వైఎస్ఆర్ నగర్ నుండి రామకోటి నగర్‌కి ప్రయాణిస్తున్నప్పుడు నా ఒరిజినల్ డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ (రిజిస్ట్రేషన్ నెం. 163135230) పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దయచేసి పై చిరునామాలో తెలియజేయండి.

PASSPORT LOST
I, IRAGANABOINA SREENIVASA RAO, S/o.IRAGANABOINA JANAKI RAMAIAH, Residing at DOOR NO.26-3-215, THYAGARAYA NAGAR, THYAGARAYA TEMPLE, VEDAYAPALEM, NELLORE, SPSR NELLORE Dt, A.P. I have lost my Original Passport bearing No. E6412246, while I was traveling from my House to Vedaya palem in my bike. If anyone found please inform at the above address.

■ నెల్లూరు జిల్లా సర్వేపల్లి దగ్గర ప్రముఖ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ Staff అర్జెంటుగా కావలెను. (1) Ex-Army Supervisors - డ్యూటీ : 8 గంటలు, జీతం : 44,000. (2) Ex-Army గార్డ్స్ – డ్యూటీ : 8 గంటలు, జీతం : 32,200 /-. (3) Gun Mens – డ్యూటీ : 8 గంటలు , జీతం : 34,500/– (4) సాధారణ గార్డులు : అర్హత : SSC, డ్యూటీ: 8 గంటలు, జీతం : 20,000/–. ఉచిత వసతి. 98492 40858, 77999 27624. [NA-7620]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.